పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# శ్రావణ్ కుమార్ దృష్టికి రేషన్ డీలర్ల సమస్యలు

**అరకులో పెన్ పవర్ 4**

ఏజెన్సీలో రేషన్ డీలర్లు సమస్యలు పరిష్కరించాలని గిరిజన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు అరకు పార్లమెంట్ ఇంఛార్జి శ్రావణ్ కుమార్ కు గురువారం వినతి పత్రం అందజేశారు, ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందించి శాలువాతో సన్మానం చేశారు,రేషన్ డీలర్లు గత కొన్నేళ్లుగా కేవలం ప్రభుత్వం ఇచ్చే కమిషన్ తోనే కొనసాగిస్తున్నామని, వచ్చే కమిషన్ కూడా సరిపోవడం లేదని వారు వివరించారు, గిరిజన సహకార సంస్థలో చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, జిసీసీలో ఖాళీలను తమకు కేటాయించి గిరిజన సహకార సంస్థలో విలీనం చేసి గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించేలా చూడాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ను కోరారు, సనుకులంగా స్పందించిన అరకు



పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్, రేషన్ డీలర్ల సమస్యలను తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెల్లి మీకు న్యాయం జరిగేలా చూస్తానని సనుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు వారు స్పష్టం చేశారు.

## అల్లూరి జిల్లా మండల స్థాయి వైసీపీ క్యాడర్

# జనసేన వైపు చూపు..!

**స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు,**
**పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 4**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వైసిపి మండల స్థాయి కేడర్ అదును చూసి జనసేన పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు ఊహగానాలు వినిపిస్తున్నాయి. పాడేరు, అరకు పార్లమెంటు పరిధిలో వైసిపి ఎమ్మెల్యే ఎంపీలు అధికారంలో ఉన్న తమకు అధికార తెలుగుదేశం పార్టీ నుండి వేధింపులు తప్పవని పలువురు వైసిపి నాయకులు జనసేన పార్టీ వైపు వెళ్లడానికి ముగ్గు చూపుతున్నారు.ఈ మేరకు జనసేన కీలక నాయకులతో చర్చలు కొనసాగిస్తున్నారు. అల్లూరి జిల్లాలో అరకు పార్లమెంట్,అరకు అసెంబ్లీ, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుచుకున్నప్పటికీ ఆ పార్టీ అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కె.భాగ్యలక్ష్మి ఇంతవరకు మండల స్థాయిలోని పార్టీ నాయకులను కలుపుకొని వెళ్లే కార్యక్రమాన్ని నిర్వహించకపోవడంతో పాటు ఇటీవల జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రస్తుతం స్థానిక సంస్థలలో అధికారంలో ఉన్న వైసిపి సర్పంచులు గాని ఎంపీటీసీలు గాని ముందుకు రాకుండా కూటమి సభ్యులే పంపిణీ చేయడంతో వైసిపి అల్లూరి జిల్లా క్యాడర్లో తీవ్ర నిరాశ నిస్పృహాలు నెలకొన్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో




ప్రజల ముంగిటకు వెళ్లాలంటే తాము ఏదైనా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అధికారంలో లేకపోవడం వల్ల అల్లూరి జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులే అత్యధికంగా సర్పంచులుగా ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా ఉన్నారు,అయితే మీరు ఇప్పుడు ఉత్తి ఉత్సావ విగ్రహాలుగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.గత వైసిపి ప్రభుత్వం హయాంలో కూడా ఎటువంటి అధికారాలు లేకుండా సర్పంచులు ఎంపీటీసీలు,జడ్పిటిసిలు ఉత్సవ విగ్రహాలు గానె ఉన్నారు.అప్పుడు అదే పరిస్థితి ఇప్పుడు అదే పరిస్థితి అయితే ఎలా సంశయంలో ప్రస్తుతం అల్లూరు జిల్లాలోని వైసిపి నాయకులకు క్యాడర్ కి కలిగింది.దీంతో పలువురు వైసిపి నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృతంగా ప్రజల ముందుకు వస్తున్నారు.జనసేన పార్టీలో చేరాలని వివిధ ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించుకుని తీర్మానించుకున్నారు.ఇందులో భాగంగానే అల్లూరి జిల్లాలోని జనసేన పార్టీ కీలక నాయకుడు తో మంతనాలు చేస్తూ మరికొద్ది రోజుల్లో అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు మండలాల వైసిపి నాయకులు సర్పంచులు,ఎంపీటీసీలు కేడర్ అంతా కలిసి జనసేన పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే దీనికి పార్టీ కోసం ఎంతో అంకితభావంతో పనిచేసిన జనసేన పార్టీ క్యాడర్ ఎంతవరకు అంగీకారం తెలుపుతుందో చూడాలి. ఇప్పటికే పలువురు వైసిపి నాయకులపై, సర్పంచులు ఎంపిటిసి లపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత, అసహనం ఉన్నాయి. అటువంటి వ్యక్తులు జనసేన పార్టీలోకి వస్తే పార్టీ మనుగడపు ముప్పు వాటిలే ప్రమాదం ఉందని పేరు చెప్పటానికి ఇష్టపడని జనసేన పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అల్లూరి చరిత్ర యువతకు స్ఫూర్తి కావాలి

**-శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**





**నర్సీపట్నం, పెన్ పవర్ (జులై 04)**

బ్రిటిష్ సేనలను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు 127వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, కృష్ణదేవిపేటలో అల్లూరి సీతారామరాజు సమాధి ఉన్న పార్కులో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఏపీ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అల్లూరి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అల్లూరి పార్కు వద్ద అధికారులు, స్థానికులు అయ్యన్నపాత్రుడుకు ఘన స్వాగతం పలికారు. అల్లూరి యువజన సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి చిత్ర మందిరాన్ని అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో కలిసి అయ్యన్నపాత్రుడు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సాయుదపోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. బ్రిటిష్ సేనలపై యుద్ధం చేసేందుకు గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు సంచరించిన ప్రాంతంలో మనం నివసించడం మన అదృష్టం అన్నారు. అల్లూరి సీతారామరాజు, ఆయన ప్రధాన అనుచరుడు గాం గంటందొర సమాధులు ఉన్న అల్లూరి పార్కును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చెందేలా ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మురళికృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిపిఒ శిరిషారాణి, ఎంపిపి గజ్జలపు మణికుమారి, కృష్ణదేవిపేట సర్పంచ్ లోచల సుజాత, టిడిపి మండలపార్టీ అద్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, జనసేన నాయకుడు రాజాన సూర్యచంద్ర, మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, క్షత్రియ సంఘం తరుపున మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, అల్లూరి యువజన సంఘం అద్యక్షుడు పడాల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3కి ప్రత్నామాయ చట్టం తెచ్చిన తర్వాతే మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేయాలి!

**చంద్రబాబు అరుకులో గిరిజనులకు**
**ఇచ్చిన హామీ అమలు చేయాలి!**
**గిరిజన చట్టం చేయకుండా డీఎస్సీ షెడ్యూల్ ప్రకటిస్తే**
**గిరిజన యువతకు తీవ్ర నష్టం**
**జీవో నంబర్ 3 పునరుద్ధరించండి లేదా**
**ప్రత్యేక చట్టం తీసుకురండి!**
**పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు!**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 4**



గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక గిరిజన చట్టం చేసిన తర్వాతే మెగా డీఎస్సీ షెడ్యూల్ ప్రకటించాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు. చెబోలు లీలా ప్రసాద్ అనే గిరిజనేతరుండు సుప్రీంకోర్టులో జీవో నెంబర్ 3 పై వేసిన పిటిషన్ మేరకు సుప్రీంకోర్టు జీవో నెంబర్ 3 రద్దు చేయడం జరిగిందని అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో అరకులోయలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3 మళ్లీ పునరుద్ధరిస్తామని ప్రకటించారని,దానిని అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కోరారు.జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించడం గాని లేదా దానికి సంబంధించి ప్రత్యామ్నాయ గిరిజన చట్టం తేవడం గాని చేపట్టకుండా మెగా డీఎస్సీ షెడ్యూల్ ప్రకటిస్తే ఆదివాసి ప్రాంతంలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు తీవ్రంగా నష్టపోతారని దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించాలని అన్నారు. ప్రస్తుతం జిల్లా విభజన అనంతరం అల్లూరి జిల్లా ఆదివాసి గిరిజన యువతి యువకులు ఎటువంటి ఉపాధి హామీ పథకాలు లేకపోవడం వలన అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నత చదువులు చదివిన ఉండిపోయారని ఇప్పుడు కనుక డీఎస్సీ షెడ్యూల్ జీవో నెంబర్ 3 పునరుద్ధరించకుండా లేదా ప్రత్యాన్మాయ చట్టం చేయకుండా పోస్టుల భర్తీ చేపడితే గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు మరింత తీవ్రంగా నష్టపోయే అవకాశం అధికంగా ఉందని దీనిని పరిగణలో తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 పునరుద్ధరించడం గాని లేదా ప్రత్యేక గిరిజన చట్టం తేవడం గాని చేయాలని లేదంటే గిరిజన నిరుద్యోగ యువతీ యువకులతో ప్రత్యేక పోరాటాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు.అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్ట్ నిర్వీరం అయిపోతుందని దీనిపై అల్లూరి జిల్లా ఏజెన్సీ అధికార యంత్రాంగం ప్రతిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ విషయంపై ఇటీవల అల్లూరి జిల్లా కలెక్టర్ ను కలిసి మాట్లాడటం జరిగిందని గిరిజన ఆదివాసి ప్రాంతాలలో ఆదివాసి గిరిజనులకే పూర్తిస్థాయి అవకాశం ఉండేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రంగం పై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులోయలో గిరిజనులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని వాటిని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్ కొండలరావు**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 4**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్ కొండలరావు సూచించారు. గురువారం గూడెం కొత్తవీధి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సచివాలయం కార్యదర్శులు సిబ్బందితో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి వనరులను సంరక్షించాలని,రక్షిత మంచినీటి సరఫరా లో మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని, మంచినీటి పైపులను మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు. నీటి నాణ్యతా ప్రమాణాలు గురించి వివరించారు.దోమల నివారణ కొరకు తగు చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో గ్రామపంచాయతీ యొక్క బాధ్యతలు, పంచాయతీ కమిటీల క్రియాశీలక పాత్రను గురించి వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల రోజువారి సమీక్షలు చేపట్టాలని సూచించారు.అలాగే ఇంటి పన్ను సక్రమంగా వసూల్ అయ్యేలా చూడాలని, మంచినీటి ట్యాంకులను 15 రోజులకు ఓసారి తప్పనిసరిగా శుభ్రపరచాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటెన్ చేయాలని వివరించారు.ఈ





కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈపిఓపిఆర్డి పాపారావు, ఆర్డబ్ల్యూఎస్ జెఈ భగవంతరావు,పంచాయతీ కార్యదర్శులు సచివాలయం కార్యదర్శులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 759 కేజీల గంజాయి పట్టివేత

## గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ ముద్దాయిలు అరెస్ట్


**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4**


అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు ముద్దాయిలను జీకే వీధి పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గంజాయి నివారణలో భాగంగా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ అదనపు ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో గూడెం కొత్త వీధి సీఐ బి.అప్పలనాయుడు, ఎస్సై కే.అప్పలసూరి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా మూడవ తారీఖు సాయంకాలం జీకే విధి సంస్థ కాలనీ వద్ద వాహనాలు తనిఖీలు చేపడుతుండగా అశోక్ లేలాండ్ వాహనంలో తరలిస్తున్న సుమారు 750 కిలోల గంజాయిని పట్టుకున్నారు.ఈ గంజాయిని ఒడిస్సా నుండి తాళ్లపాలెం హైవే జంక్షన్ కి తరలించడానికి ముద్దాయిలు ప్రయత్నించినట్లు వివరించారు.గంజాయి తరలిస్తున్న దారకొండ పంచాయతీ కి చెందిన గంగవరం గ్రామస్తుడు వండలం బాలుబద్దర్,రింతాడ పంచాయతీ కుమ్మరపల్లి గ్రామానికి చెందిన పాంగి గోవర్ధన్, గూడెం కొత్త వీధి పంచాయతీకి చెందిన మాలిగూడ గ్రామస్తుడు కోర్ర లైకోన్ అలియాస్ లక్ష్మణ్, రింతాడ పంచాయతీకి చెందిన ఊబ పొలం గ్రామస్తుడు కిల్లో శంకర్రావు పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి 759 కేజీల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు, 16,900 రూపాయలు నగదు, అశోక్ లేలాండ్,బొలెరో పికప్ రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి పంపిణీ చేసే ముద్దాయిని పట్టుకోవాల్సి ఉందని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ గంజాయి ముద్దాయిల ఆస్తులను పిడి చట్టం ప్రకారం జప్తు చేయడం జరుగుతుందని, గంజాయి రవాణాకు దూరంగా ఉండాలని వివరించారు. యువత కానీ గంజాయి రవాణా చేస్తూ గంజాయి కేసులో పట్టుపడితే వారి ఆస్తులు జట్టు చేయటం, కేసుల నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జీకే విధి సీఐ అప్పలనాయుడు, ఎస్సై కే అప్పలసూరి పాల్గొన్నారు.





# వంగవీటి మోహన్‌రంగా 77వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జీవీఎల్





గాజువాక: పెన్ పవర్, జూలై 04

రంగా పేరుతో రాజకీయ భవిష్యత్తు నిర్మించుకున్న వారెవరూ కనీసం ఆయన పేరు చట్టసభల్లో ప్రస్తావించక పోవడం దురదృష్టకరమని జీవీఎల్ అన్నారు. వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలోని గాజువాక 72 వ వార్డు సంద్రానివానిపాలెంలో రంగా గారి విగ్రహానికి బిజెపి జాతీయ నాయకుడు జీవీఎల్ నరసింహారావు పూలమాల వేసి స్మరించుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రంగా గొప్పతనాన్ని మననం చేసుకుంటూ కేవలం మూడున్నర సంవత్సరాలు మాత్రమే విజయవాడలో శాసన సభ్యుడుగా ఉన్నప్పటికీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను గత 35 ఏళ్లుగా అత్యంత పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తున్నటువంటి వ్యక్తిగా రంగా అని కొనియాడారు. రంగా ని ప్రత్యక్షంగా చూడనటువంటి, కనీసం అప్పుడు పుట్టని యువతను కూడా ఆయన ప్రభావితం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అని జీవీఎల్ వ్యాఖ్యానించారు. రంగా మరణించి మూడున్నర దశబ్దాలయినా, ఆయన్ని ప్రజలు మర్చిపోలేదని, ఆయన విగ్రహాలు వేలాది గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు ఏర్పాటు చేశారని, ఇటువంటి ఉదాహరణ దేశచరిత్రలో మరెక్కడా లేదని ప్రస్తావించారు. ఆయన మరణమే 1989లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రధాన కారణమైందని వ్యాఖ్యానించారు. అటువంటి విశిష్టత ఉన్న వ్యక్తి గనుకనే ఆయన గురించి పార్లమెంటులో మాట్లాడానని జీవీఎల్ వ్యాఖ్యానించారు. రంగా పేరుతో రాజకీయ భవిష్యత్తును నిర్మించుకున్న నాయకులెవరూ ఆయన పేరును కనీసం ఒక్కసారి కూడా పార్లమెంటులో ప్రస్తావించలేదని, బహుశా అసెంబ్లీలో కూడా ఎవరూ ఒకసారి కూడా మాట్లాడలేదని, ఇది అత్యంత దురదృష్టకరమని జీవీఎల్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, మరియు గాజువాక కాపు సామాజికవర్గం ప్రముఖులు కరణంరెడ్డి నర్సింగ రావు స్థానిక కార్పొరేటర్ స్టాలిన్ ,గాజువాక కాపు యువత కొసిరెడ్డి గణేష్ , కంఠంరెడ్డి మనోజ్ , బార్గవ్ , జెర్రిపోతుల ముత్యాలు, బొండా యల్లాజీరావు, గూటూరు శంకరరావు,నాగేశ్వరావు , జిలకర్ర భువనేశ్వరి, కట్టా పద్మ, లక్ష్మీ మరియు కాపు సామాజిక వర్గానికి చెందిన అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. నరసింగరావు మాట్లాడుతూ పేదల కోసం ప్రాణాలర్పించిన మహనీయులు వంగవీటి మోహనరంగా అని అన్నారు. రంగా పేరు విజయవాడ జిల్లాకి, అంతర్జాతీయ విమానాశ్రయంకు పెట్టాలని మరియు విశాఖ బీచ్ రోడ్డులో విగ్రహం పెట్టాలని పార్లమెంటులో ప్రస్తావించిన మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావుకి కాపు సంఘం తరపున కేఎన్ఆర్ తదితరులు సత్కరించారు. తూర్పు కాపులకు ఓబిసి కోసం కృషి చేస్తున్నందుకు జీవీఎల్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎల్ చే కేక్ కటింగ్ అనంతరం పేదలకు చీరల పంపిణీ తర్వాత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి, వైద్య సేవలు అందించారు.

## మన్యం వీరుడు అల్లూరి కి ఘన నివాళి అర్పించారు: టిడిపి



గాజువాక, పెన్ పవర్, జూలై 04

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని బీచ్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తదితరులు.


## డిగ్రీ కళాశాలలో అల్లూరి జయంతి వేడుకలు




అరకులో, పెన్ పవర్ జూలై 4

అరకులోయ మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకను జయంతి వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు, కళాశాలల ప్రిన్సిపాల్స్ కే భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు కలసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేస్తారు, కళాశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ మన్య ప్రాంత ప్రజలకు ఎంతగానో సేవలు అందించిన గొప్పనాయకుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. చరిత్ర అధ్యాపకురాలు వైవిజయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల రక్షణకు ఎంతగానో కృషి చేసిన గొప్ప వీరుడు అల్లూరి సీతారామ రాజు అన్నారు. ఆర్ట్స్ విభాగాధిపతి పి నాగబాబు మాట్లాడుతూ యావత్ భారతదేశం చరిత్రలోనే తను గిరిజనుడు కానప్పటికీ గిరిజనుల కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు అల్లూరి అన్నారు ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎం మనీతో కుమారి అధ్యాపకులు పి సుందరిరాణి ఎల్ఎంఎస్ గణేష్ ఎస్ రాజు బి లచ్చన్న వి కామేశ్వరరావు ఎస్ అప్పారావు బి గురవయ్య ఆర్ట్స్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లాతో మర్యాదపూర్వక భేటీ గండి



విశాఖ సిటీ,
పెన్ పవర్ ,జులై 4

పల్లాని కలిసిన గండి బాబ్జి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజ కవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుని గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి ఉత్తర నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెల్లంకి భరత్ మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి దుస్సాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ సామాజిక పరిస్థితులపై కొద్దిసేపు ముచ్చటించారు.

## కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ నాగమణి

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 4

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఎంపీటీసీ పసుపులేటి నాగమణి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను మర్యా దపూర్వకంగా కలిశారు.ఆమెతోపాటు వైసీపీ లోతా దేవుడు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు జీకే వీధి మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అలాగే జీకే వీధి నుండి సీలేరు ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. సానుకూ లంగా స్పందించిన కలెక్టర్ జీకే వీధి నుండి సీలేరు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయని కలెక్టర్ వివరించినట్లు వారు తెలిపారు.



## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంకు అల్లూరి సీతారామరాజు పేరు: పల్లా







గాజువాక: పెన్ పవర్, జూలై 04

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వతంత్ర సమర యోధులు , విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పేరున నామకరణ చేస్తామని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక పార్టీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు గారి 127 జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్ర ఈ దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లెక్కించెదరి ఇతను మిగిలిపోతుంది అని ఉన్నారు. మహానుభావులు ఇచ్చిన స్ఫూర్తిని సందేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ప్రసాదుల శ్రీనివాస్ జిల్లా టిడిపి నాయకుడు కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ. బెల్లంకొండ రాజన రాజు. దాట్ల శ్రీనివాసరాజు,టాక్స్ శ్రీనివాస్ వర్మ,రౌత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## "కొయ్యూరు"లో ఘనంగా అల్లూరి" 127వ జయంతి" వేడుకలు





కొయ్యూరు,పెన్ పవర్ జులై 4

స్వాసంత్ర సమర యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలు పలు గ్రామాల్లో, కార్యాలయాలల్లో ఘనంగా నిర్వహించారు.రాజేంద్రపాలెం అల్లూరి పార్క్ లో ఉన్న అల్లూరి స్మారకమందిరం లో అల్లూరి విగ్రహనికి ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, సర్పంచ్ పీట సింహాచలం, ఎంపీడీఓ లాలం సీతయ్య,తహసీల్దార్ రాజేశ్వరరావు, ఏ ఓ ఉమాదేవి ఆధ్వర్యంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార్లు పాల్గోని పూలమాలలతో నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఎంపీపీ మాట్లాడుతూ... దేశానికీ తెల్లదొరల బానిస సంకెళ్లు నుండి అమాయక గిరిజనులను విముక్తి కలిగించి స్వేచ్ఛను ప్రసాదించటం కోసం అల్లూరి చేసిన ఉద్యమ పోరాట స్ఫూర్తితో బ్రిటిష్ వాళ్ళ ను పారద్రోలి అల్లూరిని స్మరించు కొంటున్నామని మనం అన్నారు. అల్లూరి సీతారామరాజు ఒక మహోన్నత శక్తి అని ఆయన పోరాటం ఆదర్శ నియాయం అన్నారు.అతి చిన్న వయస్సు లోనే గుండెల నిండా దేశ భక్తి తో దేశ దేశలలో గుర్తింపు కలిగిన పౌరుడిగా చేసిన స్వాసంత్ర పోరాట ఫలితమే నేడు ఆయన జయంతి వేడుకలు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సీతయ్య, తహసీల్దార్ రాజేశ్వరరావు, రెవిన్యూ అధికారి దుమంతి సత్యనారాయణ పలువురు వక్తలు అల్లూరి త్యాగ ఫలాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో , డి టి సీతారాం, పలువురు సెక్రటరీలు, వి ఆర్ ఓ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మంప లో జయంతి వేడుకలు...:** స్వాసంత్ర సమర యోధుడు అల్లూరి జయంతి పురస్కరించుకొని కూటమి నాయకులు మంప, కొయ్యూరు లలో ఉన్న అల్లూరి విగ్రహల వద్ద బీజేపీ, టీడీపీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపారు. అక్కడ ఉన్న అల్లూరి విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.టీడీపీ పాడేరు నియోజకవర్గం టిఎన్టియూసి కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి, స్థానిక సర్పంచ్ సింహాచలం,మాజీ ఎంపీటీసీ శివరామరాజు, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ లు మాకాడ బాలరాజు,సిపిఐ నాయకులు పొట్టిక సత్యనారాయణ చంద్రరావు, అరిమెల రాజు, గూడెపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ







ఎన్ఏడి, పెన్ పవర్, జులై 4

జీవీఎంసీ 90వ వార్డ్, బుచ్చిరాజుపాలెం, సీతారామరాజునగర్ పార్క్ నందు స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులకు మిఠాయి పంచి పెట్టడం జరిగింది. అనంతరం వార్డ్ పర్యటనలో భాగంగా 90వ వార్డ్, ఏపీఎస్ఇబి కాలనీలో సెంటానమ్స్ స్కూల్ వద్ద, సీతారామరాజు నగర్, శివాలయం అనుకొని ఉన్న సిసి కాలువలు పూడిక పేరుకుపోయి, శిథిలావస్థకు చేరుకోవడం జరిగింది. అలాగే డ్రైన్లు, నూతన బిటి రోడ్ కొరకు, వినోద్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఏఈ వెంకట్ లక్ష్మీతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సీతారామరాజు నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరాజు, ఎన్ఎస్ఎన్ రాజు, కేఎస్ఎన్ రాజు, తిరుపతి రాజు, పెంటకోట రాము, మధు, కాకాని నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధ్యక్షులు జగన్మోహన్, ఏ ఎస్ ఆర్ శ్రీను, బొడ్డపల్లి వేణు గోపాల్, రూప, పతంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి నిత్య కళ్యాణం





సింహాచలం, పెన్ పవర్, జులై 4

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా విభాగాధిపతులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 04

జిల్లాలోని శాఖాధికారులు సమన్వయంతో పని చేయాల ని, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని గురువారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరు కుంటూ జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా శాఖాపరంగా పథకాల అమలు, వాస్తవ పరిస్థి తులు, పెండింగ్ అంశాలను తమ దృష్టికి తీసు కురావాలన్నారు. శాఖలవారీగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రతిపాదనల నివేదికను మూడు రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. కలెక్ట రేట్ మీటిం గ్ హాలులో గురువారం సాయంత్రం జిల్లా అధికా రులతో పరిచయ కార్యక్రమం జరి గింది. జాయిం ట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ భాగస్వామయ్యా రు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నా రు. అక్కడ వచ్చే ఫిర్యాదులకు సకా లంలో పరిష్కారం చూపాలని చెప్పారు. ఇక నుంచి ఫైళ్లను ఇ – ఆఫీస్ ద్వారానే పంపాలని స్పష్టం చేశారు. దినపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూ ల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించి అదే రోజు ప్రతి స్పందన (రీజాయిండ ర్) ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎం. పోలినా యుడు, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డ్వామా పీడీ సందీప్, డీఈవో ఎల్. చంద్రకళ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు సాగి సీతారామరాజు చిన్న రాము కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



**విశాఖ సిటీ, పెన్‌పవర్, జూలై 4**

జీ.వీ.ఎం.సీ 87 పరిధిలో గల కణితి కాలనీ రాజుల వీధిలో వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఐఎ. స్టీ.యూ సీ నాయకులు సమాజ సేవకులు కణితి గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి న మానవతా వాది గ్రామంలో నేనున్నానన్ను ని గ్రామంలోప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించిన ఏకైక వ్యక్తి సాగి సీతారామరాజు విశాఖ స్టీల్ ప్లాంట్లో లో 38 సంవత్సరాల సేవలందించి, ఉత్తమ ఉద్యోగి గా అధికారులు వద్ద పేరుపొంది స్టీల్ ప్లాంట్ కు సేవలు అందిం చి, పదవి విరమణ పొందిన సాగి సీతారామ రాజు కి వార్డ్ కణితి గ్రామ కమిటీనాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నము జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగడవేణుబాబు, మద్దపు దామోదర్, కార్యదర్శి దుగ్గపు దానప్పలు, ఎస్ పాపారావు, ప్రగడ శంకర్రావు, మల్ల రాము, పేరూరు గణేశ్వరరావు,చిత్రాడ గంగరాజు, దాస రి అప్పుడు, కొన్న కోటేశ్వర రావు తదిత రులు పాల్గొన్నారు.


## మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందికి జరిమానా



**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 4**

మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందికి రూ.10వేలు చొప్పున రూ.90వేలు జరిమానా అనకాపల్లి 13వ ఎం.ఎం. కోర్ట్ విధించింది. అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 9 మంది పట్టుబడ్డారు. వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో ఈరోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి.విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.90వేలు జరిమానా విధించారు. అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, ద్విచక్ర వాహనదారుల పై 31 కేసు నమోదు చేసి, రూ.17,585లు జరిమానా వేశారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ పైడపు నాయుడు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జనసేన నాయకుల ఘన నివాళి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 4**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన నాయకులు సిద్ధార్థ మార్క్, ఇతర కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మనందరికీ మార్గదర్శి అని, స్వతంత్ర పోరాటంలో తెల్ల దొరలను గడగడలాడించిన పోరాట వీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.

## అల్లూరికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**విశాఖ సిటీ ,పెన్ పవర్,జూలై 04**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘన నివాళులర్పిం చారు. గురువారం అల్లూరి 127వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగ్ హాలులోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఆయన బాట లో ప్రతి ఒక్కరూ నడిచి అల్లూరి స్ఫూర్తిని కాపా డాలని సూచించారు. అనంతరం తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీ.వీ ఎం.సీ ఫ్లోర్ లీడర్లతో కలిసి బీచ్ రోడ్డులోని ది పార్కు సమీపంలో ఉన్న అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఏవో దేవ్ ప్రసాద్, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్లకు పూర్వ వైభవం

**5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.**
**మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనిలో గల అన్న క్యాంటీన్ భవనానికి ఆధునీకరణ పనులకు శంకుస్థాపన.**








**మధురవాడ, పెన్‌పవర్, జులై 4**

పేదల పక్షపాతి అయిన చంద్రన్న సారధ్యంలో నిరుపేదలకు అండగా ఉంటూ పేదోడికి పట్టెడన్నం పూటకు రూ.5 కే అందిస్తూ మూడు పూటలా కడుపు నిండా ఆహారాన్ని అందించే అన్నా కేంటిన్స్ బడుగు బలహీన వర్గాల పాలిట వరం అని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు.ఆమె ఆధ్వర్యంలో 5వ వార్డ్ మధురవాడ,మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనిలో గల అన్న క్యాంటీన్ భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు.... తనయుడు గంటా రవితేజ హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మొల్లిహేమలత,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధానకార్యదర్శి మొల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ...ఆహ్లాదకరమైన వాతావరణంలో పూటకు రూ.5 చొప్పున నాణ్యమైన ఆహారం మూడు పూటలా అందించడం నిరుపేదలకు ఒక వరమని,అనాధలుగా రోడ్లు పక్కన నివసించేవారు,నిరుపేదలు ఈ అన్న క్యాంటీన్లో మూడుపూట్లా కడుపునిండా అన్నం తిని తన జీవన గమనాన్ని ఆరోగ్యకరంగా ముందుకు సాగించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ(జపాన్),జనసేన అధ్యక్షులు దేవర శివ,మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు,పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బోయి వెంకట రమణ, బోయి రమాదేవి,నమ్మి శ్రీను,వార్డ్ ప్రధాన కార్యదర్శి ఈగల రవి కుమార్,వియ్యపు నాయుడు,చక్రపాణి,మాచర్ల నాగేశ్వరావురావు,కాంబపు కామరాజు,యువత అధ్యక్షులు కొండపు రాజు,రామునాయుడు, ఆనందరావు,రమణమ్మ,ఈగల అప్పల నాయుడు,రాము నాయుడు, గంటా రమేష్,చంటి,కృష్ణవేణి, నూకరాజు,మదీనా, సత్యనారాయణ స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా అదనపు ఎస్పీ విజయభాస్కర్ ఆధ్వర్యంలో..**

## ఘనంగా విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు






**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 4**

జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి, జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలుతో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి జయంతిని జరుపుకోవడం తెలుగు జాతికే కాకుండా దేశానికే గర్వకారణమన్నారు. అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన విప్లవ వీరుడని, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకులేకుండా చేశడన్నారు. విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో, ప్రాణ త్యాగానికి సిద్దపడి 1924, మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచరన్నారు. ఆయన పోరాటం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇనస్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్రశేఖర్, గణేష్, కుమారస్వామి, ఎస్సైలు ప్రసాద్, శ్రీనివాస్, రామారావు, రఘువర్మ, వెంకటేశ్వరరావు, సావిత్రి, దివ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల వద్ద నుండి మట్టి నమూనాలు సేకరించండి...!

**ఆర్ ఎస్ కె సిబ్బందికి ఏవో ఉమాదేవి సూచన.**




**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 4**

మండలంలోని చీడిపాలెం రైతు సేవ కేంద్రం (ఆర్ ఎస్ కె)లో గురువారం మండల వ్యవసాయ అధికారిణి డీ.ఉమాదేవి ఆధ్వర్యంలో మండలంలోని వ్యవసాయ శాఖ, అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన విత్తనాలను మండలంలోని అర్హులైన రైతులందరికీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు విత్తనాలను దుర్వినియోగం చేస్తే తగు చర్యలు తీసుకోవాలని ఆర్ ఎస్ కె సిబ్బందిని ఆదేశించారు. అలాగే రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించాలని సూచించారు. అంతేకాకుండా రైతులకు త్వరితగతిన ఈ-క్రాప్ నమోదు చేయాలని ఆదేశించారు. ముమ్మరంగా వ్యవసాయ పనులు సాగుతున్న నేపథ్యంలో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

## దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్ర లో అల్లూరి ఒక మహోన్నతమైన శక్తి అంటున్న అవంతి

**భీమిలి నియోజకవర్గం వై.సి.పి పార్టీ కార్యాలయం**



**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 04**

స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి పురస్కరించుకుని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి వైసిపి పార్టీ కార్యాలయం లో జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించడం జరిగింది దేశం కోసం యువ్వన ప్రాయం లో ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు మన నియోజకవర్గం లో మన మండలం లో పాండ్రంగి లో జన్మించ డం మన అందరి అదృష్టం అలాంటి యోధు డుని స్మరించుకోవడం నా పూర్వజన్మ సుకృతం అంటున్న అవంతి వేడుక ల్లో భాగంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల లు వేసి అవంతి సమాంజలి ఘటించగా వైసిపి నాయకులు కార్యకర్తలు జోహార్ మన్యం వీరుడు అంటూ నినాదాలుతో హోరెత్తించారు అనంతరం అవంతి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశానికి భక్తుడైన నేను ఆయన ఆశయాలకు భక్తుడిని ఎందుకంటే ,ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం అడిగితే వచ్చింది కాదని, ప్రపంచంలో రవి అస్త మించని రాజ్యం ఏదైనా ఉందంటే అది కేవలం బ్రిటిష్ సామ్రాజ్యం అని,తెల్ల దొరలుగా పిలువ బడిన వీళ్ళు మన దేశాన్ని 200 సం తమ కబంద హస్తాలులో ఉంచుకొని మనలను బానిసలుగా చేసుకుని చిత్ర హింసలుకు గురి చేయడం మన భారతదేశ మహిళల మానా లను దోచేయడం మన జాతిని చంపడం చేస్తుం టే హింసకు ప్రతి హింసే సరైన సమాధానం అంటూ బ్రిటిష్ పాలనకు వ్యతిరే కంగా అడవు ల్లో ఉండి అడవి సంతతి వారికి అండగా నిలిచి ప్రజల హక్కులు కోసం, స్వాతం త్ర్యం పోరాటం కోసం ఎదురొడ్డి నిలిచి 27 ఏళ్ళ యవ్వనం ప్రాయం లోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా వీరుడు అల్లూరి సీతారా మరాజుని అలాంటి యోధు డుని స్మరించు కోవడం నాకు చాలా సంతోషం గా ఉందని, ఈ రోజు మనం పీల్చే స్వేచ్ఛా వాయువులు ఆనా డు అల్లూరి లాంటి ఎంతో మంది సమరయో దుల పుణ్య ఫలమని,ఏదో ఆయన జయంతి లేదా వర్ధంతి రోజే కాకుండా ప్రతీరోజు ఆయన్ని స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగు ణంగా దేశభక్తి ని మదిలో నింపుకుని జీవించాల ని పిలుపునిస్తూ మాట్లా డారు ఈ వేడుకల్లో భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు అభిమా నులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు చేపట్టండి

**విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**





**విశాఖపట్నం, పెన్ పవర్, జూలై 4**


శ్రీ వరాహ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జూలై 20 న నిర్వహించే సింహాచలం గిరి ప్రదర్శనలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల ని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులకు సూచించారు. గురు వారం ఆయన జీ.వీ.ఎం.సీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, విశాఖ జిల్లా జాయిం ట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఇతర ఉన్నత అధి కారులతో కలసి సింహాచలం దేవస్థానం తొలి పావంచ, అడవివరం, అప్పుఘర్, లుంబిని పార్కు, సీతమ్మధార ,కైలాసపురం, మాధవధార మాధవ స్వామి దేవాలయం పరిసరాలు, గోపా లపట్నం మీదుగా సింహాచలం వరకు గిరి ప్రద క్షిణ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు.ఈ సంద ర్భంగా సింహాచలం గిరి ప్రదర్శన రూట్ మ్యాప్ ను సింహచలం దేవస్థానం కార్యనిర్వహక ఇంజనీర్లు శ్రీనివాసరావు, రాంబాబు కలెక్టర్ కు చూపించారు. అనంతరం గిరి ప్రదర్శనకు లక్షలాదిగా భక్తులు వస్తారని తొలి పావంచ వద్ద కొబ్బరికాయలు కొట్టే మార్గంలో అధిక సంఖ్య లో క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సింహాచలం దేవస్థానం అధికారులను ఆదేశిం చారు. రోడ్లు మరమ్మతులు,పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యు త్తు దీపాలు,మొబైల్ టాయిలెట్స్ అలాగే బీచ్ లో స్నానానికి దిగే భక్తుల కొరకు లుంబిని పార్క్ వద్ద జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం సింహాచలం కొండపైకి వెళ్లే రెండు ఘాట్ రోడ్ల ప్రవేశ మార్గాలను, గిరి ప్రదర్శన రోడ్డు మార్గాన్ని పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా గిరి ప్రదర్శన రోడ్లు ,లుంబిని పార్కు బీచ్ లలో పారిశుద్ధ్య పనులు త్వరగతిన చేపట్టాలని అధికారుల ను ఆదేశించారు. ఈ పర్యటనలో జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు కే వి ఎన్ రవి, వినయ్ కుమార్, రామ్మోహన్రావు, వెను గోపాల్ 2,3,8 జోన్ల కమిషనర్లు శైలజ వల్లి, విజయలక్ష్మి, హేమావతి, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి, ఆర్డిఓ లు భాస్కర్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం

**పెద్ద మనసు చేసుకున్న వై.ఎస్.ఆర్సిపి సీనియర్ నాయకులు స్పందన బాబురావు**

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 4**

జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ఏ ఎస్.ఆర్ కాలనీలో గత కొన్నాళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కోయిలాడ దుర్గ మహిళలకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు వైయ స్సార్ సి.పి సీనియర్ నాయకులు స్పందన బాబురావు. నిత్యం ఆ కుటుంబం హాస్పిటల్ చుట్టూ మెడిసిన్ కోసం తిరుగుతు న్నారు ఆమెను చూసేందుకు తన భర్త ఉపాధి లేకుండా ఆమె సేవలు చేస్తూ ఉండటం ఇద్దరు చిన్నపిల్ల లు పిల్లలకు బాగోగులు చూసే వాళ్ళే లేకపోవ డం తన మనసు చెల్లించిందని ఆయనఅన్నారు అనంతరం బాబురావు మాట్లాడుతూ నేను ఇచ్చిన సహాయం వాళ్లకి తగినంతది కాదని నాకు తెలుసు అయినా నా మనసు



చలించి నిత్యం వాళ్ళ పడుతున్న బాధలో నా ఉడత భక్తి సాయమని ఆయన వాపోయారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు రఘునాథ రెడ్డి. బుజ్జి. జీవన్. దిలీప్ తదితరులు పాల్గొ న్నారు

# ఘనంగా అల్లూరి 127వ జయంతి వేడుకలు

## అల్లూరి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం









**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 04**

అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో విప్లవ వీరుడు అల్లూరి సితారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్,అల్లూరి కీర్తి దశ దిశలో వ్యాపించి ఉందని,ఎన్నేళ్ళైనా ఆయన స్ఫూర్తిని మనం చర్చిస్తూనే ఉంటామని అటువంటి మహనీయుని పేరుతో ఏర్పడిన జిల్లాలో పని చేయడం అదృష్టంగా భావించి ఇక్కడి గిరి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. గిరి ప్రజలకోసం,వారికి సేవలు అందించడం కోసం కొన్ని రాష్ట్రాలలో ఐటిడిఎలు ఏర్పాటు చేసారని,వాటిలో ప్రాజెక్ట్ అధికారులుగా విధులు నిర్వర్తించే వారిని ప్రత్యేకంగా పరిశీలించి నియమిస్తారని తెలిపారు.అటువంటి వారి ద్వారా గిరిజన ప్రాంతాలలో కొంత మార్పు వచ్చిందన్నారు. ఐతే ఇక్కడితో ఆగకుండా ... సమస్యలు,లోటుపాట్లు గుర్తించి ఆర్ధిక,మానవ వనరుల లభ్యత మేరకు అందరి సహకారంతో అభివృద్ధి చేయాల్సి ఉందని కలెక్టర్ వివరించారు. ఇక్కడి పాఠశాలల్లో విద్యార్ధులకు సిగ్గు, బిడియం ఎక్కువని వాటిని పారద్రోలేందుకు,ఇతరులతో నేరుగా మాట్లాడే విధంగా చర్యలు తీడుకోవాలని సూచించారు.రంపచోడవరంలో యోగా ద్వారా దీనిని సాధించడం జరిగిందని గుర్తు చేసారు.కేవలం 40 రోజుల యోగ శిక్షణ ద్వారా కొంతమంది పిల్లలు బెంగుళూర్ లో జరిగిన యోగ పోటీలలో పాల్గొని రెండవ స్థానం సాధించారన్నారు.అటువంటి వారిని గుర్తించి వారికి అవసరమైన తర్ఫీదు ఇస్తే జిల్లాకు,రాష్ట్రానికి ఉపయోగపడతారని తద్వారా ప్రస్తుత అభివృద్ధిని తదుపరి స్థాయికి తీసుకువెల్ల వచ్చని తెలిపారు.విద్యా వ్యవస్థలో కొత్త వ్యూహాలు అమలుకు చర్యలు తీసుకుంటామని తద్వారా వారు జిల్లాకు, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు.రహదారి సౌకర్యం విషయానికి వస్తే పూర్తి స్థాయిలో రహదారులు ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని,అందులో భాగంగా పాడేరు ఐటిడిఎ ఫరిధిలో గతంలో రహదారి సదుపాయం లేని 2500 గ్రామాలుండగా వాటిని 978కి తగ్గించగలిగామని, రంపచోడవరం ఐటిడిఎ ఫరిధిలో రహదారి సదుపాయం లేని 573 గ్రామాలుండగా వాటిని 250కి తగ్గించగలిగామని వివరించారు.దీనిని తదుపరి స్థాయికి తీసుకు వెళ్ళాల్సిన భాద్యత మనందిరిపైన ఉందన్నారు.అల్లూరి స్ఫూర్తితో ప్రాంతీయ,పార్టీలకు అతీతంగా అందరూ హాజరు కావడం ఎక్కడా చూడలేదని,ఇది మంచి పరిణామమని,ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని సూచించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ, అల్లూరి ఆయుష్షు తక్కువే అయినా కీర్తి ప్రతిష్టలు ఎక్కువగా సాధించారని కొనియాడారు.అటువంటి వారి చరిత్రలు పిల్లలకు చెప్పడం ద్వారా వారిలో స్ఫూర్తి ని౦పవచ్చని చెప్పారు. ఎక్కడ పుట్టినా ఎక్కడ పనిచేసినా ప్రస్తుతం పని చేస్తున్న మన్యం ప్రాంతం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎంపి డా.తనూజ రాణి మాట్లాడుతూ,పోరాటాల సాధనతోనే హక్కులు సాధించవచ్చని అల్లూరి నిరూపించారని,అదే స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు సాధన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.పాడేరు శాశన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సాధించవచ్చని నమ్మిన అల్లూరి సాయుధ పోరాటానికి సిద్ధమయ్యారని చెప్పారు.అరకు శాశనసభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, అల్లూరి చరిత్ర ద్వారా మన్యం వాసుల భాధలు చదువుకున్నామని, ప్రస్తుతం కూడా వారి భాదలు అలానే ఉన్నాయని, వారికి జరుగుతున్నా అన్యాయాల నుండి కాపాడటానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు.మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, ఆదివాసీలకు శక్తి ఉందని, కాని యుక్తి కావాలని, అటువంటి యుక్తిని వినియోగించి అల్లూరి సీతారామరాజు శాయుధ పోరాటం చేసారని గుర్తు చేసారు.ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అతిధులందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ బి. పద్మావతి అల్లూరి జీవిత చరిత్రను క్లుప్తంగా ఆహ్లాదకరంగా,అందరికి అర్ధమయ్యే విధంగా వివరించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అల్లూరి జన్మదినాన్ని పురష్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్ధిని ఎం.మేఘన, కందమామిడి జిటిడబ్ల్యు స్కూల్ 10వ తరగతి విద్యార్ధిని వి.ప్రమీల మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్నారు.అదేవిధంగా డ్రాయింగ్ పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్ధిని షేక్ దిల్షరి బీబీ, కందమామిడి జిటిడబ్ల్యు స్కూల్ 10వ తరగతి విద్యార్ధిని పాంగి ఎల్లమ్మ మొదటి,రెండవ బహుమతులు గెలుచుకున్నారు.ఉపన్యాస పోటీలలో కందమామిడి జిటిడబ్ల్యు స్కూల్ 10వ తరగతి విద్యార్ధిని జి.ప్రవల్లిక, గుత్తులపుట్టు జిటిడబ్ల్యు స్కూల్ 8వ తరగతి విద్యార్ధి బి.నాగ చరణ్య మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ఎంపిపిలు, ఎంపిటిసిలు,జెడ్పిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ స్వర్ణపుష్పార్చన








**సింహాచలం, పెన్ పవర్, జులై 4**

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం, గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారిణి మనోగ్న



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 4**

మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్షలు జరిపారు. ఈ మేరకు స్థానిక పి హెచ్ సి వైద్య అధికారిణి మనోగ్న, సి హెచ్ ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ప్రస్తుతం వాతావరణం లో మార్పులు, మలేరియా, డేయోరియా, తో పాటు సాధారణ జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున విద్యార్థులంతా ముందు జాగ్రత్త గా వేడి నీళ్లు, వేడి భోజనం తీసుకోవాలి సూచనలు చేశారు. వర్షాలు పెరుగుతున్నందున జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్య లు తలెత్త కుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థులకు వివిధ పరీక్షలు జరిపారు. పలువురు విద్యార్థులకు రక్తహీనత ఉన్నట్టు గుర్తించి తగిన ఆహారం, ఓ ఆర్ ఎస్ పేకెట్లు అందించాలని వైద్య అధికారి మనోగ్న పాఠశాల హెచ్ ఎం మురళి, హాస్టల్ వేల్ఫర్ అధికారి వేణు లకు సూచించారు. ఈ వైద్య శిబిరం లో పలువురు ఉపాధ్యాయలతో పాటు, వైద్య సిబ్బంది పి హెచ్ ఎన్ భవానీ, ఏ ఎన్ ఎం చెల్లయ్యమ్మ, ఆశ కార్యకర్తలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అది అయిపోగానే మా యాక్షన్ ప్లాన్ మొదలుపెడతాం

### మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్






**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 4**

వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ టీ.డీ.పీ కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన కూటమి నేతలు ప్రస్తుతం హనీమూన్‌లో ఉన్నారని,వారి హనీమూన్ అయిపోగానే తమ యాక్షన్ ప్లాన్ మొదలు పెడతామన్నారు. ఇక అసెంబ్లీ ఎన్ని కల్లో తమ పార్టీ ఊహించని విధంగా పరాజ యం పాలైందన్న అమర్నాథ్.దానికి గల కారణా లను విశ్లేషించుకుంటున్నా మని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలతో తమ ప్రభుత్వం మం చి పాలన అందించిందన్నారు. అయినా ప్రజలు తిరస్కరించారని వాపోయారు. వాలం టీర్ల వల్ల ప్రజలకు మేలు జరిగినప్పటికీ, పార్టీ మాత్రం నష్టపోయిందన్నా రు. ఎన్నికల్లో ఓటమి చెందిన నేతలందరూ వాలంటీర్లపై ఇదే అభిప్రా యంతో ఉన్నారని చెప్పుకొచ్చారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**కురుపాం : పెన్ పవర్ జూలై 04**

కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గురువారం రావాడ రామభద్రపురం పీ హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శంకర రావు ఆధ్వర్యంలో విద్యార్థులు కు పరీక్షలు నిర్వహించారు.వ్యక్తిగత పారిశుద్ధ్యం ,చేతులు శుభ్రపరచడం పై విద్యార్థులు కు అవగాహన పరిచారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల జి. రామ గోవింద, వార్డెన్ కె. సూర్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ

### జూలై 7న నారాయణ్ సేవా సంస్థాన్ -350 మందికి లింబ్ మరియు కాలిపర్స్ అందజేత






**విశాఖ సిటీ ,పెన్ పవర్ ,జూలై 04**

దేశ విదేశాల్లో దివ్యాంగులకు, మానవాళికి సేవలందిస్తున్న ఉదయపూర్‌కు చెందిన నారాయణ్ సేవా సంస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లోని దివ్యాంగుల కోసం ఉచిత నారాయణ్ లింబ్ మరియు కాలిపర్స్ ఫిట్టింగ్ కోసం జూలై 7 ఆదివారం విశాఖప ట్నంలో భారీ శిబిరాన్ని నిర్వహించనుంది. ఈ శిబిరం విశ్వనాద్ కన్వెన్షన్, పోర్ట్ స్టేడియం, కళావాణి ఆడిటోరి యం ప్రాంగణంలో ఉదయం 8:00 నుండి సాయంత్రం 6:00 గంటల మధ్య జరుగుతుం ది.గురువారం హోటల్ దసపల్లా లో జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థాన్ మీడియా అండ్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ భగవా న్ ప్రసాద్ గౌర్ మాట్లాడుతూ గత 39 సంవత్స రాలుగా వివిధ రాష్ట్రాలలోని వికలాంగులకు ప్రయోజనం చేకూర్చేందుకు సంస్థ కృషి చేస్తోం దన్నారు. రోడ్డు ప్రమాదం లేదా ఇతర ప్రమాదాల కార ణంగా చేతులు, కాళ్లు కోల్పోయి వైకల్యా నికి గురైన వారుని ఎంపిక చేసి అవయ వాలకు కొలతలు తీసుకుంది. విశాఖ పట్నం నగరంలో తొలిసారిగా 350 మందికి పైగా దివ్యాంగులకు నారాయణ్ లింబ్ ధరించేలా సంస్థాన్ కొత్త జీవితాన్ని కానుకగా అందించనుంది.ఈ వ్యక్తుల కు నారాయణ్ లింబ్ ఫిట్‌మెంట్ తర్వా త నడక కోసం క్రమబద్ధమైన శిక్షణ ఇవ్వ బడు తుంది. ఇందుకోసం సంస్థాన్‌కు చెందిన 80 మంది సభ్యుల బృందం సేవలందించేందుకు సిద్ధంగా ఉంటుంది. విశాఖపట్నంలోని వివిధ సంస్థల వాలంటీర్లు కూడా ఈ శిబిరంలో సేవలు అందిం చనున్నారు. .ఈ శిబిరంలో, స్థానిక సంస్థ సేవా భారతి (%ష్ట్రఐఐ%) వనవాసి కళ్యాణ్ ఆశ్రమం, గుజరాతీ సమాజ్, మార్వాడీ సమాజ్, ఆల్ ఇండియా మార్వాడీ సమాజ్, రాజస్థాన్ సంస్కృత మండల్, కచ్ కేడియా పాటిదార్ సమాజ్, మార్వాడీ యువ మంచ్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కళ్యాణ్ సహా 20కి పైగా సామాజిక సేవా సంస్థలు సొసైటీ, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, అగర్వాల్ మహాసభ, మహావీర్ ఇంటర్నేషనల్, ఆరోహన్ ట్రైబల్ సొసైటీ, ఒరియా (ఉత్కల్) సమాజ్, గాయత్రీ పరివార్, శ్రీ విష్ణు సేవా ఛారిటబుల్ ట్రస్ట్, రేంజర్ ఫోర్స్ ఛారిటబుల్ ట్రస్ట్, విప్రా ఫౌండేషన్, ఖండల్ విప్ర సభ, గణేష్ పూజ సాంస్కృతిక సంఘం, శ్రీ సత్య సాయి సేవా సమితి, సమృద్ధి ఫౌండేషన్, యువ భారతీయ ప్రజ్వల్ వాణి కళ్యాణ్ సమాజ్, జే.సి ఐ. వైజాగ్ ఎక్సలెన్స్, వైజాగ్ వాలంటీర్స్ అసోసియేషన్ అనుబంధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా మీడియా అండ్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ భగవాన్ ప్రసాద్ గౌర్, విశాఖపట్నం బ్రాంచ్ కో-ఆర్డినేటర్ రాజ్ కుమార్ శర్మ, ఆశ్రమ ఇంచార్జి రాజేష్ రావత్ క్యాంపు పోస్టర్‌ను విడుదల చేశారు. సామజిక విశ్లేషకులు సన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన వైసిపి నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 4**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వైసిపి నియోజకవర్గ కార్యాలయం పిలుపుమేరకు జీకే వీధి మండల వైసిపి నాయకులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర సం గ్రామంలో పోరాడిన విధానాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. అల్లూరి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వంతల అరుణ్ కుమార్, కో ఆప్షన్స్ సభ్యులు దావీదు, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మజీద్, వైసిపి నాయకులు రామ్మూర్తి, చందు, బాబి, ప్రసాదు, నూకరాజు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ తేదీలోగా మొక్కలు నాటాలి

## -10వ తేదీ నాటికి గోతులు పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 04**

ఎన్ఆర్ఇజిఎస్ కింద మొక్కలు నాటే కార్యక్రమం వేగవంతం చేయాలని,నాణ్యమైన మొక్కలు సేకరించి రైతులకు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట నుండి జిల్లాలోని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎపిఎం లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 లో లక్ష్య సాధన, 2024-25 లో టార్గెట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఈ నెల పదవ తేదీలోగా మొక్కల నాటడానికి అవసరమైన గోతులు తీయడం పూర్తి చేయాలని, 20వ తేదీలోగా మొక్కలు నాటడం పూర్తీ చేయాలని సూచించారు. పనులు వేగవంతం కావాలని ఆదేశించారు. అదేవిధంగా మన నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలు,ఇతర ప్రాంతాల నుండి తేవలసిన మొక్కలు గూర్చి ఆరా తీసారు.ప్రభుత్వ నిభంధనల ప్రకారం మొక్క సైజు,నాణ్యత పరిశీలించాలని, అందుకు ఎంపిడిఓ ఆద్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు బృందంగా ఏర్పడి తనిఖీ చేయాలని ఆదేశించారు.ఇతర ప్రాంతాల నుండి తీసుకు వచ్చిన మొక్కలలో ఎంత వరకు బతికేది చూడాలని, నాణ్యతా లోపాలతో పంపించిన నర్సరీలను బ్లాక్ లిస్టు లో పెట్టాలని సూచించారు.ముఖ్యంగా జీడిమామిడి,సిల్వర్ ఓక్ మొక్కలకు డిమాండ్ ఉన్నందున వాటిని వాటితో పాటు ఇతర పండ్ల మొక్కలను రైతుల అభీష్టం మేరకు సేకరించాలని ఆదేశించారు. కాఫీ పంటకు సంబంధించి ఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టడానికి అవకాశం లేనందున కాఫీ మొక్కల పెంపకానికి కాఫీ బోర్డు, స్పైస్ బోర్డు అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఆపరేషన్ పరివర్తన కింద గంజాయి పంటకు బదులుగా ఇతర మొక్కల విస్తరణకు పోలీసు శాఖ ద్వారా మొక్కలు పంపిణీ చేయాలని ఆదేశించారు. రంపచోడవరం ఐటిడిఎ ఫరిధిలో 1.17 లక్షల మొక్కలు అవసరం కాగా హెచ్ఎన్ టి సి లో 35 వేలు మాత్రమె



అందుబాటులో ఉన్నాయని మిగిలిన మొక్కలు కడియం నర్సరీల నుండి తెప్పిస్తామని రంపచోడవరం పిఒ సూరజ్ గనోరే కోరగా వాటి నాణ్యత పరిశీలించాలని, ఆయా నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలు చూసి ఆర్డర్ ఇవ్వాలని లేకుంటే సబ్ కాంట్రాక్టర్ ద్వారా నాణ్యత లేని మొక్కలు పంపే అవకాశముందని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా ఓడిశా మహారాష్ట్ర నుండి మొక్కలు తెప్పించటానికి గల అవకాశాలు,ధర,నాణ్యత కూడా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.పాడేరు ఐటిడిఎ పిఒ మాట్లాడుతూ, పరివర్తన కింద పది వేల ఎకరాలలో మొక్కలు నాటడం జరిగిందని, ప్రస్తుతం ఐటిడిఎ ఫరిధిలో లక్ష మొక్కలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతమున్న 2.34 లక్షల ఎకరాల్లో గ్యాప్ ఫిల్లింగ్, రిజనువేషన్ కార్యక్రమాల ద్వారా కాఫీ దిగుబడి పెంచాలని కలెక్టర్ సూచించారు.చింతూరు ఐటిడిఎ ఫరిధిలో మొక్కల పెంపకానికి సంబంధించి నిర్వాసితులకు 6,800 ఎకరాలు భూమికి బదులు భూమి ఇవ్వాల్సి ఉండగా వెయ్యి ఎకరాలు మంజూరు చేయడం జరిగిందని,



అందులో కూడా ఎటువంటి కార్యకలాపాలు చేయటం లేదని,మిర్చి వేస్తున్నరని ఐటిడిఎ పిఒ చైతన్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మిర్చి పంట పై నష్టం వచ్చే అవకాశమున్నందున రైతులతో చర్చించి వారికి అవసరమైన ఇతర పంటలవైపు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఆపరేషన్ పరివర్తన కింద గంజా సాగు చేస్తున్న రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారని, వారికి అవసరమైన 1.74 లక్షల మొక్కలు కావాలని కోరారు. అదేవిధంగా కొంతమంది ఎంపిడిఓలు అదనంగా విస్తీర్ణం పెంచటానికి మొక్కల అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా 10 వ తేదీలోగా ప్రతిపాదనలు పంపిస్తే శాంక్షన్ చేస్తామన్నారు.వై.రామవరం, మారేడుమిల్లి మండలాల్లో రబ్బర్ అడుగుతున్నారని వాటిని కూడా ప్రతిపాదించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టరేట్ నుండి డ్వామా పిడి శివయ్య, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎస్.బిఎస్ నంద్, రమేష్ కుమార్ రావు, మండలాల నుండి ఎంపిడిఓలు, ఎపిడిలు తదితరులు పాల్గొన్నారు.

# యూ పి.ఎస్సి పోటీ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## 14 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ -జిల్లాలో హాజరుకానున్న 5,729 మంది అభ్యర్థులు

## జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్





**విశాఖ సిటీ పెన్ పవర్ , జూలై 04**

యూపీఎస్సీ జులై 07న నిర్వహించబోతున్న ఈపిఎఫ్ఓ,ఈఎస్ఐసి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యూపీఎస్సి నియమించిన పరి శీలకులు పరీక్షా కేంద్రాలను శుక్రవారం సంద ర్శించి, పరిశీలిస్తారన్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు, సూపర్ వైజర్లు పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులు,సూపర్ వైజర్లతో డిఆర్ఓ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంప్లాయి ప్రోవిడెంట్ ఫండ్ ఆర్గనైజషన్ ( ఈ.పీ.ఎఫ్.ఓ) పర్సనల్ అసిస్టెం ట్స్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (%జూఐప్రు%) నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులకు సంబం ధించిన పరీక్షలు జులై 07 వ తేదీన జరుగను న్నాయని తెలిపారు. ఈ.పి.ఎఫ్.ఓ పరీక్ష ఉదయం 9.30 నుంచి 11.30 గం.ల వరకు, ఈఎస్ఐసి పరీక్ష మధ్యాహ్నం 02.00 నుంచి 04.00 గం.ల వరకు జరుగు తాయన్నారు. ఈ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 5,729 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు యూపీఎస్సీ మార్గదర్శకాలు తు.చా తప్పక పాటించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకురావాలన్నారు. ప్రశ్నాప త్రాలు చేరిన నాటి నుంచి పరీక్ష పూర్తయి బండి ల్స్ ను యూపీఎస్సీకి చేరవేసే వరకు నిబంధన లను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్లకు ఆయన సూచిం చారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలి క్యులేటర్, స్మార్ట్ వాచెస్,ఇతర స్మార్ట్ పరికరా లను తీసుకురాకూడదని చెప్పారు. అభ్యర్థు లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రం లోనికి అనుమతిం చాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా సమయానికి అరగంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్ష నిర్వహించే రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరా యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఏపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఎఎన్ఎమ్ లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖాధికారులకు తెలిపా రు. తాగునీరు వంటి సదుపాయాలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జీ.వీ.ఎం.సి అధి కారులను ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణ కు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించ డానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ, పోలీస్ , రెవిన్యూ , పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి



**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 4**

జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నము సమావేశ మందిరంలో గురువారం మహోన్నత వ్యక్తి, ధీరుడు, స్వాతం త్ర్య సమరయోధుడైన అల్లూరి సీతారా మరాజు జయంతిని పురస్కరించుకొని జల్లి పల్లి సుభద్ర గౌరవ్ చైర్ పర్సన్, జిల్లా ప్రజా పరిషత్, మాట్లా డుతూ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన ఆయన, తండ్రి శ్రీరాములు రాజు చేత పెంచ బడ్డారు. చిన్నప్పటి నుంచే ధైర్యవం తుడిగా, న్యాయప రుడిగా పేరుగాంచిన సీతా రామ రాజు, బ్రిటిష్ వారి దోపిడీ, అణచివే తలను చూ సి తట్టుకోలే కపోయారు. 1922లో, బ్రిటిష్ వారు అమలు చేసిన అడవి చట్టాలకు వ్యతి రేకంగా గిరిజన ప్రజలను ఏకతాటిపెట్టి, సాయు ధ పోరాటానికి నాయకత్వం వహించా రు.ఈ పోరాటాన్ని చరిత్ర లో మన్యం విప్లవం పిలుస్తా రు అని కొనియడా రు. మన్యం బిడ్డగా తనకెం తో గర్వంగా వుందని తెలియజేస్తారు. అని ఎం.పోలినాయుడు, ముఖ్య కార్యనిర్వాహ ణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నము వారు మాట్లాడు తూ సీతారామరాజుకు స్వా తంత్ర్యం పట్ల అమిత మైన ప్రేను ఉండేది. బ్రిటి ష్ వారి నుండి దేశాన్ని విముక్తి చేయడమే ఆయన జీవిత లక్ష్యం చేసు కొని సీతారామ రాజు కుల, మత, వర్ణ వ్యవస్థల కు వ్యతిరేకంగా



పోరాడారని అందరికీ సమాన హక్కులు ఉండా లని ఆయన కోరుకున్నార న్నారు. డి.సత్యన్నా రాయణ, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నమువారు మా ట్లాడుతూ గిరిజన ప్రజల హక్కుల కోసం సీతా రామరాజు ఎంతో కృషి చేశారన్నారు.వారి సం స్కృతి, సంప్రదా యాలను, కాపాడుకోవ డానికి కృషి చేసారని, రెండేళ్ల పాటు బ్రిటిష్ వారితో పోరాడిన సీతా రామరాజు, 1924 మే 7న కొయ్యూరు గ్రామం లో అమరత్వం చెందారు. అల్లూరి సీతారామ రాజు ఒక స్ఫూర్తిదాయక వ్యక్తి. ఆయన ధైర్యం, నిజాయితీ, త్యాగం మనందరికి ఆదర్శప్రా యంగా ఉండాలని పి.వి. ఎస్.శర్మ విశ్రాత పరిపానాధికారి, జిల్లా ప్రజా పరిషత్, విశాఖప ట్నము వారు తెలియజేస్తూ ఈ సందర్భంగా శ్రీ అల్లూరి సీతారామరాజు వారిని కొనియాడుచూ గీతాన్ని ఆలపించారు.

ఈ కార్యక్రమములో జల్లి పల్లి సుభద్ర గౌరవ్ చైర్ పర్సన్, జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్న ము,ఎం.పోలినాయుడు, ముఖ్య కార్యనిర్వాహ ణాధికారి, జిల్లా, ప్రజా పరిషత్, విశాఖపట్నము, శ్రీ డి సత్యన్నారాయణ, ఉప ముఖ్య కార్యని ర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, విశాఖ పట్నము మరియు. యాన్మంది జిల్లా ప్రజా పరి షత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు







**సింహాచలం, పెన్ పవర్, జులై 4**

శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం, రాష్ట్ర దేవాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీ స్వామివారి కార్యనిర్వహక కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు అల్లూరి చూపిన బాట మనకు ఆదర్శప్రాయమని కొనియా డారు. సమాజ స్థాపనకు పోరాట స్ఫూర్తి మనకు నేటికీ ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. గురువారం శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో భాగంగా చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# నాతవరం లో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు...







**నాతవరం పెన్ పవర్ (జులై 04)**

బ్రీటీస్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అగ్గిపిడుగుఅల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలు వైసిపి సీనియర్ నాయకులు పైల పోతురాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం మండల కేంద్రములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామరాజు స్వతంత్ర సమరయోధులలో ఒక్కరిని,అటువంటి వ్యక్తి జయంతిని జరుపుకోవడం ఎంతో అదృష్టమని, ప్రతి ఒక్కరూ ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన్యం గుండెల్లో విప్లవ జ్యోతులు రగిలించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన తెలుగుజాతి గర్వించదగిన ధీరుడు, స్వతంత్ర సంగ్రామ యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన అన్నారు. బ్రిటిష్ బంధాల నుండి భరతమాత విముక్తి కోసం భారత బానిస సంకెళ్లు చెంచేందుకు భావితరాలకు స్వేచ్ఛను అందించేందుకు అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు చరిత్రను ముందు తరాలకు తీసుకు వెళ్లడానికి ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాలు బాబు,జడ్పిటిసి కాపారపు అప్పలనర్స, స్థానిక సర్పంచ్ గొలగాణ రాణి,ఉప సర్పంచ్ కోరిక అప్పలరాజు, వర్తక సంఘం అధ్యక్షులు తూతికి నాగేశ్వరరావు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ వారిని గడగడ లాడించిన ధీరుడు అల్లూరి సీతారామ రాజు

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి






**విశాఖ సిటీ పెన్ పవర్ జులై 04**

అల్లూరి తెలుగువాడు కావటం మనకి గర్వకారణం అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం బర్మా క్యాంప్ ఎ ఎస్ ఆర్ నగర్ లో అయన విగ్రహానికి బాబ్జి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారిని గడగడ లాడించిన ధీరుడు అల్లూరి సీతారామ రాజు అని అన్నారు . బ్రిటిష్ వారిపై ఆయన పోరాట పటిమ దేశ ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు చిన్ననాటి నుండే విదేశీ పాలనపై దండెత్తిన ఘనుడు అల్లూరి సీతారా మరాజు అని అన్నారు .ఆయన బ్రిటిష్ వారు దేశాన్ని వదిలి వెళ్లిపోవాలనే లక్ష్యంతో చేసిన పోరాటా న్ని స్ఫూర్తిగా తీసుకోవాలి అని చెప్పా రు .ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయ కులు వెల్లంకి భరత్ ఉత్తర నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పసుపులేటి ఉషా కిరణ్ బి.జే.పీ నాయకులు సునీల్ గారు ఈతల పాక సుజాత పాల్గొన్నారు.

# అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం

## "చుట్టూ బంద"లో 127వ జయంతి వేడుకల్లో కొట్టగుల్లి సుబ్బారావు.

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 4**




గిరిజనుల భుక్తి కోసం, భూమి కోసం పోరాటం చేసిన స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శప్రాయం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్ట గుల్లి సుబ్బారావు అన్నారు. గురువారం మండలంలోని కినపర్తి పంచాయతీ చుట్టూ బంద లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గిరిజనుల కోసం గిరిజనుల స్థితిగతులు మార్చేందుకు బ్రిటిష్ వారితో ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. 20 మందితో ప్రారంభమైన స్వతంత్ర ఉద్యమ పోరాటం 200 మందితో సంపూర్ణంగా బ్రిటిష్ వారిపై దండెత్తి వారి గుండెల్లో దడ పుట్టించగలిగిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు సాధించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. గిరిజనులు బ్రిటిష్ వారి కాలంలో ఏం కోల్పోయారో వాటిని దక్కించుకోవడానికి అల్లూరి సీతారామరాజు ఆదివాసీల తరపున చేసిన పోరాటం నేడు ప్రభుత్వాలు తెలుసుకొని ఆర్థిక అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబు, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, లోత భీమరాజు, శ్యామల వరలక్ష్మి, బేరా సత్యనారాయణ, కాకూరి చందర్రావు, బంగారం పేట మాజీ సర్పంచ్ రాజు, బి ఈశ్వరరావు, ఎల్ చిన్నబ్బాయి, తదితర టిడిపి నేతలు అభిమానులు పాల్గొన్నారు.